నల్లగొండ వాసికి జాతీయ ఆధ్యాత్మిక సేవా పురస్కారం

అవార్డు అందుకుంటున్న కొండోజు కృష్ణమాచారి

రామగిరి, ఆగస్టు 26: నల్లగొండకు చెందిన రిటైర్డ్ పంచాయతీరాజ్ అధికారి, ప్రముఖ అధ్యాత్మికవేత్త కొండోజు కృష్ణమాచారికి తెలుగు సంస్కృతీ, సాహితీ సేవా ట్రస్ట్ వారు జాతీయ ఆధ్యాత్మిక సేవా పురస్కారాన్ని అందించారు. ట్రస్ట్ వారితో పాటు తెలంగాణ సంస్కృతీ, సాహితీ బుక్ ఆఫ్ రికార్డు ఆధ్వర్యంలో తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, ఒరిస్సాలో తెలుగు సంస్కృతీ, సాహితీ జాతీయ పురస్కారాల ప్రధానోత్సవాన్ని ఈ నెల 25న హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో నిర్వహించారు. దేశ వ్యాప్తంగా ఆయా రంగాల్లో 95 మందికి పురస్కారాలు అందించగా.. తెలంగాణ నుంచి కొండోజు కృష్ణమాచారికి పురస్కారాన్ని సంస్థ వ్యవస్థాపక చైర్మన్ మాచవరం గౌరీశంకర్ అందించారు. కృష్ణమాచారికి అవార్డు రావడంపై విశ్వబ్రాహ్మణ సేవా సంస్థ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాస్, పెందోట సోము, ప్రతినిధులు తరుణోజు భీష్మాచారి, శ్రీపాద కృష్ణామాచారి, బొడ్డుపల్లి రామకృష్ణ, దాసోజు బ్రహ్మాచారి హర్షం వ్యక్తం చేశారు.

సాగర్ వెనుక జలాల వద్ద లిఫ్ట్ ఏర్పాటుకు కృషి

● ఎమ్మెల్యే బాలూనాయక్

మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాలూనాయక్

చందంపేట(నేరేడుగొమ్ము), ఆగస్టు 26 : నాగార్జునసాగర్ బ్యాక్ వాటర్‌తో నేరేడుగొమ్ము మండలంలోని కాచరాజుపల్లి గ్రామ సమీపంలోని గాజుబేడం వద్ద లిఫ్టు ఏర్పాటుకు కృషి చేస్తానని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్ అన్నారు. జోగ్ ఉత్సవాల్లో భాగంగా ఆదివారం రాత్రి సుద్దబాయి, బుగ్గతండా సమీపంలోని వేంకటేశ్వర బర్మాస్వామి, తుల్చిసాద్ దేవాలయంలో పూజారి వాంకుణావత్ బిక్కునాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన పూజల్లో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. కాచరాజుపల్లి, సుద్దబాయి, బిల్డింగ్‌తండా, ఊరపాయతండాలకు చెందిన రైతులకు సాగునీరు అందించేందుకు గాజుబెడ వద్ద లిఫ్టు ఏర్పాటుకు ఇప్పటికే ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలిపారు. విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి లిఫ్ట్ మంజూరుకు కృషి చేస్తానన్నారు. అనంతరం చందంపేట మండలంలోని గువ్వలగుట్ట గ్రామంలో మహాలక్ష్మమ్మ జాతరలో ఎమ్మెల్యే పాల్గొని పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో బావోజీ బిక్కునాయక్, యాదాద్రి దేవాలయ స్తపతి జటావత్ మోతీలాల్‌నాయక్, మాజీ ఎంపీపీ గోవిందు యాదవ్, మాజీ సర్పంచ్ పాపానాయక్, ముక్కామల వెంకటయ్యగౌడ్, నాయకులు లోకసాని కృష్ణ, హరికృష్ణ, శ్రీనివాస్‌నాయక్, ధావూర్యానాయక్, రమేశ్‌నాయక్, హన్మానాయక్ పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ నకిరేకల్ కార్యవర్గం ఎన్నిక

అధ్యక్షుడు ఆనంద్‌బాబు

ప్రధాన కార్యదర్శి సుధాకర్

నకిరేకల్, ఆగస్టు 26 : పీఆర్‌టీయూ మండల కార్యవర్గాన్ని సోమవారం పట్టణంలోని సంఘం ప్రాంతీయ కార్యాలయంలో జరిగిన సంఘం సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షురాలిగా కడారి అనిత, అధ్యక్షుడిగా వంటల ఆనంద్‌బాబు, ప్రధాన కార్యదర్శిగా చిక్కుల సుధాకర్, అసోసియేట్ అధ్యక్షుడిగా వట్టె సైదులు, ఉపాధ్యక్షులుగా నాగం అనిల్‌రెడ్డి, కోనేటి వెంకటయ్య, కదిరె శ్రీరాములు, మహిళా ఉపాధ్యక్షులుగా మూడుదుడ్ల పద్మ, ఉప్పు నవత, కార్యదర్శులుగా నిమ్మశెట్టి భిక్షమయ్య, పొడిచేటి శంకర్, వేముల శ్రీను, మహిళా కార్యదర్శులుగా సురకంటి సునీత, పూసోజు కవిత ఎన్నికయ్యారు. కడారి అనిత అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్, ఎన్నికల అధికారులు గుడిపెల్లి కుశలవరెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఎస్సీసెల్ మండలాధ్యక్షుడిగా రమేశ్

రమేశ్‌కు నియామక పత్రాన్ని అందిస్తున్న ఎమ్మెల్యే

నార్కట్‌పల్లి, ఆగస్టు 26 : కాంగ్రెస్ పార్టీ ఎస్సీసెల్ మండలాధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన గద్దపాటి రమేశ్‌ను నియమించినట్లు సెల్ జిల్లా చైర్మన్ బోడ స్వామి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం చేతుల మీదుగా రమేశ్‌కు నియామకపత్రాన్ని అందించినట్లు పేర్కొన్నారు.

నేడు నల్లబ్యాడ్జీలతో ఆర్టీసీ కార్మికుల నిరసన

● ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్

నల్లగొండ సిటీ ఆగస్టు 26 : కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ మంగళవారం నల్లబ్యాడ్జీలతో విధులకు హాజరై నిరసన తెలుపనున్నట్లు ఆర్టీసీ కార్మికులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలులో తీవ్ర జాప్యం జరుగుతుండడంతో తాము ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు పేర్కొన్నారు. ఆర్టీసీ యాజమాన్యం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు అడ్డుకట్ట వేసేందుకు అన్ని కార్మిక సంఘాలతో కలిసి నిరసన కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు.

16ఏండ్లలో 34సార్లు రక్తదానం

● ఆదర్శంగా నిలుస్తున్న హెడ్ కానిస్టేబుల్ రమేశ్

రక్తదానం చేస్తున్న హెడ్ కానిస్టేబుల్ రమేశ్

బొడ్రాయిబజార్, ఆగస్టు 26 : జిల్లా కేంద్రానికి చెందిన హెడ్ కానిస్టేబుల్ పాలెల్లి రమేశ్ ఏ -పాజిటీవ్ రక్తం కావాల్సిన వారికి అందుబాటులో ఉంటూ 16ఏండ్లలో 34సార్లు రక్తదానం చేసి ఆదర్శంగా నిలుస్తున్నాడు. సూర్యాపేట బ్లడ్ బ్యాంకులో రక్తం కొరత ఉన్న విషయాన్ని తెలుసుకున్న రమేశ్ సోమవారం స్వచ్ఛందంగా వెళ్లి రక్తదానం చేశారు. కరోనా సమయంలో ఒకే ఏడాదిలో 4 సార్లు రక్తదానం చేయడంతో పాటు సోషల్ మీడియాలో అన్ని రకాల బ్లడ్ గ్రూప్‌లకు చెందిన వారితో వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేసి నిత్యం అందుబాటులో ఉండే విధంగా చేశారు. హైదరాబాద్‌కు చెందిన జీపన్ ధర్ సంస్థకు మరణానంతరం తన అవయవాలను దానం చేసే విధంగా అంగీకార పత్రం సైతం అందించారు. రమేశ్ చేస్తున్న రక్తదానం, స్వచ్ఛంద కార్యక్రమాలకు పోలీస్ ఉన్నతాధికారులు, సిబ్బందితో పాటు ప్రముఖులు అభినందిస్తున్నారు.

ఆసక్తికరం.. మాయల పకీరు నాటకం

అర్జున్‌రావును సన్మానిస్తున్న సీనియర్ జానపద కళాకారులు

హుజూర్‌నగర్, ఆగస్టు 26 : పట్టణంలో రంగస్థల కళాకారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జానపద కళాకారుల సంబురాలు సోమవారం ముగిశాయి. చివరి రోజు హైదరాబాద్‌కు చెందిన కళాకారుల శ్రీకృష్ణ నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. నంది గరుడ అవార్డు గ్రహీత, రంగస్థల ప్రఖ్యాత నటుడు అర్జున్‌రావు నటించిన మాయల పకీరు నాటకాన్ని జనం ఆసక్తిగా తిలకించారు. అనంతరం సీనియర్ కళాకారుడు దొంతగాని సత్యనారాయణ కళాకారులను సన్మానించారు. కార్యక్రమంలో గోవిందు, వీరబీబు, నాంజి, వినోద్, మణిదీప్, భద్రాచలం, సుకన్య పాల్గొన్నారు.


హుజూర్‌నగర్‌లో కృష్ణుడికి పూజలు చేస్తున్న భక్తులు

మేళ్లచెర్వు : అంగన్‌వాడీ -4లో గోపిక, కృష్ణుల వేషధారణలో చిన్నారులు

నేరేడుచర్ల : కోదండ రామాలయంలో భక్తుల పూజలు

భక్తిశ్రద్ధలతో కృష్ణాష్టమి

నేరేడుచర్ల(గరిడేపల్లి) : పొనుగోడు వేణుగోపాల స్వామి ఆలయంలో ప్రత్యేక అలంకరణలో స్వామివారు

సూర్యాపేటలో కృష్ణుడి వేషధారణలో చిన్నారి

నేరేడుచర్ల(గరిడేపల్లి) ఆగస్టు 26 : గరిడేపల్లి మండలం పొనుగోడు గ్రామంలోని రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి ఆలయంలో సోమవారం కృష్ణాష్టమి సందర్భంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. ఈ సందర్భంగా కృష్ణ, గోదా, లక్ష్మీ అమ్మవార్లకు అష్టోత్తరాలతో కుంకుమార్చన నిర్వహించగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దర్శించుకున్నారు.

● హుజూర్‌నగర్ : పట్టణంలో త్రైత సిద్ధాంతం ఆధ్వర్యంలో కృష్ణా ష్టమి వేడుకలు జరిపారు. ప్రబోధ సేవా సమితి హిందూ జ్ఞాన వేదిక అధ్యక్షుడు పోటు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కృష్ణ తత్వం ప్రపంచానికి దారి చూపుతూనే ఉంటుందన్నారు. పోటు జయవాణి, కడియాల రామకృష్ణ, మహేశ్, సైదా, నరసింహారావు, శివ, శైలజ పాల్గొన్నారు.

మట్టపల్లి ఆలయంలో రెండ్రోజుల పాటు వేడుకలు

మఠంపల్లి : మండలంలోని మట్టపల్లి లక్ష్మీ నరసింహస్వామి క్షేత్రంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను రెండ్రోజుల పాటు నిర్వహించనున్నట్లు దేవాలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, ఈఓ సిరికొండ నవీన్ తెలిపారు. వేడుకల్లో భాగంగా 27న తెల్లవారుజామున పంచసూక్త విధానంగా పంచామృతాభిషేకం, అర్చనలు, మధ్యాహ్నం 12గంటలకు నివేదనలు, సాయంత్రం 6గంటలకు శ్రీకృష్ణ పరమాత్ముడికి విశేష ఆరాధనలు, శ్రీకృష్ణ జన్మవృత్తాంతం ప్రవచనాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. 28న ఉదయం 8గంటలకు కృష్ణుడి విశేష ఆరాధన, అర్చనలు, పొన్నవాహన సేవ, ఉట్లు కొట్టే కార్యక్రమం, సాయంత్రం 7గంటలకు మహా నివేదన, తీర్థప్రసాదం అందజేసే కార్యక్రమాలు చేయనున్నట్లు పేర్కొన్నారు.

● మేళ్లచెర్వు : మండలంలో అంగన్‌వాడీ -4 సెంటర్‌లో చిన్నారులు గోపిక, కృష్ణుడి వేషధారణలో అలరించారు. కార్యక్రమంలో టీచర్ ప్రియాంక, ఆయ లక్ష్మి, తల్లులు పాల్గొన్నారు.

కోదండ రామాలయంలో..

నేరేడుచర్ల : పట్టణంలోని కోదండ రామాలయంలో ఆలయ పూజారి ఆశిష్ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన శ్రీ కృష్ణుడి విగ్రహానికి పంచామృతాలతో అభిషేకం, పూజలు చేశారు.

● బొడ్రాయిబజార్ : సూర్యాపేట జిల్లా కేంద్రంలోని లక్ష్మీ వెంకటసాయి ఓకేషనల్ కళాశాలలో విద్యార్థులు కృష్ణుడు, గోపిక వేషధారణలో ఉట్టి కొట్టారు. కళాశాల కరస్పాండెంట్ కారింగుల బాలగౌడ్ మాట్లాడుతూ భారతదేశ సంస్కృతీ సంప్రదాయాలను నేటి తరాలకు తెలియజేయడం కోసమే కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు తెలిపారు. కళాశాల చైర్మన్ విజయలక్ష్మి, ప్రిన్సిపల్ స్వాతి, అధ్యాపకులు పాల్గొన్నారు.

జిల్లా కేంద్రంలోని 45వ వార్డు విద్యానగర్‌లో గల అంగన్‌వాడీ కేంద్రంలో కృష్ణాష్టమి వేడుకలు జరిపారు. వార్డు కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్, టీచర్ మల్లీశ్వరి, ఉమామహేశ్వరి, సంధ్య, నవనీత, జ్యోతి, దివ్య, మృదుల, పద్మ, కుక్కడపు భిక్షం, సందీప్, ఇస్మాయిల్ ఉన్నారు.

● తిరుమలగిరి/నాగారం : మండలంలోని పలు గ్రామాల్లో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సాయంత్రం మండల కేంద్రంలో ఉట్లు కొట్టి ఉత్సాహంగా గడిపారు.

కృష్ణుడి జీవితం మానవాళికి ఆదర్శం : సాయిలుగౌడ్

తిరుమలగిరి(తుంగతుర్తి) : కృష్ణుడి జీవితం మానవాళికి ఆదర్శమని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు తునికి సాయిలుగౌడ్ అన్నారు. మండల కేంద్రంలో ఆయన శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో హాజరై మాట్లాడుతూ భారత దేశంలో ప్రతి పండుగకు ఒక చరిత్ర ఉంటుందన్నారు. నీతి, నిజాయతీ, ధైర్యం, పట్టుదల, మానవత్వం క్ర మశిక్షణతో ముందుకు సాగాలని సూచించారు.

● నూతనకల్ : మండలపరిధిలోని చిల్పకుంట్ల గ్రామంలో గల అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులు గోపిక, శ్రీకృష్ణుడి వేషధారణలో అలరించారు.

కృష్ణుడు, గోపికల వేషధారణలో చిన్నారులు

డెంగ్యూతో బాలుడు మృతి

చీకటి వర్షిత్ (ఫైల్)

హుజూర్‌నగర్, ఆగస్టు 26 : పట్టణంలో డెంగ్యూ జ్వరంతో సోమవారం బాలుడు మృతి చెందాడు. తల్లిదండ్రులు తెలిపిన వివరాల ప్రకారం.. సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండలం వెలిశాలకు చెందిన చీకటి మల్లేశ్, శోభ దంపతులకు ఇద్దరు కుమారులు కాగా.. మల్లేశ్ పదేండ్లుగా హుజూర్‌నగర్‌లో కారు నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. పెద్ద కుమారుడు వర్షిత్ (12) స్థానిక వీవీఎం పాఠశాలలో ఆరో తరగతి చదువుతున్నాడు. ఐదు రోజుల క్రితం వర్షిత్‌కు తీవ్ర జ్వరం రావడంతో కోదాడలోని ఓ ప్రైవేట్ దవాఖానలో చికిత్స చేయించారు. జ్వరం ఎంతకూ తగ్గక పోవడంతో టెస్టులు చేయించగా డెంగ్యూ జ్వరం అని నిర్ధారణ కావడంతో మెరుగైన చికిత్స నిమిత్తం కోదాడ నుంచి ఖమ్మం తరలించారు. అక్కడ చికిత్స పొందుతుండగా పరిస్థితి విషమించడంతో అత్యవసర వైద్యం నిమిత్తం సోమవారం హైదరాబాద్‌కు తరలిస్తుండగా మార్గ మధ్యంలో బాలుడు మృతి చెందినట్లు తెలిపారు.

రెండు సార్లు కాంటా వేయడంతోనే తరుగు

● రేషన్ బియ్యం సరఫరాపై పౌరసరఫరాల శాఖ వివరణ

సూర్యాపేట, ఆగస్టు 26 (నమస్తే తెలంగాణ) : జిల్లా వ్యాప్తంగా రేషన్ డీలర్లకు సరఫరా అయ్యే బియ్యం బస్తాలు రెండు సార్లు కాంటా వేసి ఎగుమతి, దిగుమతి చేయడంతో పాటు నెలల తరబడి గోదాముల్లో నిల్వ ఉండడం వల్ల బస్తాల్లో తరుగు వస్తుందని సివిల్ సప్లై జిల్లా మేనేజర్ టీఎన్ఎస్ ప్రసాద్ వివరణ ఇచ్చారు. డీలర్లకు వెళ్లే బియ్యం శాల్తీల లెక్క కాకుండా 100శాతం కాంటా వేసి అందిస్తామని పేర్కొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకుడు సత్తిబాబు

బీఆర్ఎస్‌తోనే అన్ని వర్గాలకు న్యాయం

● బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు సత్తిబాబు

కోదాడ, ఆగస్టు 26 : బీఆర్ఎస్‌తోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ సర్పంచ్ పైడిమర్రి సత్తిబాబు, కార్మిక విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ నయీమ్ అన్నారు. కోదాడ పట్టణంలోని ఏఆర్ఏఆర్ ఫంక్షన్‌హాల్‌లో సోమవారం నిర్వహించిన పార్టీ పట్టణ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల పేరుతో అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేసిందని, ప్రభుత్వ వైఫల్యాలను కార్యకర్తలు గడపగడపకు వెళ్లి ప్రజలకు తెలియజేయాలన్నారు. పార్టీ కోసం కష్టపడిన ప్రతీ కార్యకర్తకు రానున్న రోజుల్లో తగిన గుర్తింపు ఉంటుందని, సైనికుల్లా కష్టపడాలని సూచించారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రంలో ప్రజలందరూ సంతోషంగా ఉన్నారని, త్వరలోనే మళ్లీ మంచి రోజులు రానున్నాయని పేర్కొన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు కుక్కడపు బాబు, ప్రధాన కార్యదర్శి గట్ల కోటేశ్వర్‌రావు, తుమ్మలపల్లి భాస్కర్, కర్ల సుందర్‌బాబు, మామిడి రామారావు, హాజీ నాయక్, సాధిక్, మజహర్, ఉపేందర్‌గౌడ్, చీమ శ్రీను, నాగరాజు, నాసిర్ పాల్గొన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

సీజ్ చేసిన 23 క్వింటాళ్ల రేషన్ బియ్యంతో ఎస్ఐ వీరన్న, సిబ్బంది

మద్దిరాల, ఆగస్టు 26 : అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని పట్టుకొని సీజ్ చేసినట్లు ఎస్ఐ వీరన్న సోమవారం తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నల్లగొండ జిల్లా నకిరేకల్‌కు చెందిన కాసం వీరభద్రయ్య చుట్టుపక్కట గ్రామాల నుంచి 23 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని తక్కువ ధరకు కొనుగోలు చేశాడు. ఆ బియ్యాన్ని మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలం నర్సింహులగూడెంకు చెందిన రాజరాజేశ్వరి రైస్ మిల్లర్ మేకపోతుల గోవర్ధన్‌రెడ్డికి అధిక ధరకు విక్రయించడానికి గాను డీసీఎంలో మద్దిరాల మండలం మీదుగా అక్రమ రవాణా చేస్తుండగా వాహనాల తనిఖీల్లో పట్టుబడినట్టు పేర్కొన్నారు. రేషన్ బియ్యం, వాహనాన్ని సీజ్ చేసి డీసీఎం డ్రైవర్, విక్రయిస్తున్న వ్యక్తి, కొనుగోలు చేస్తున్న వ్యక్తిపై కేసులు నమోదు చేసినట్టు ఎస్ఐ తెలిపారు.

విద్యుదాఘాతంతో గాయపడ్డ మహిళ మృతి

చందంపేట, ఆగస్టు 26 : విద్యుదాఘాతంతో తీవ్రంగా గాయపడ్డ మండలంలోని పొగిళ్ల గ్రామానికి చెందిన జటావత్ లక్ష్మి(40) చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. చందంపేట మండలంలోని పొగిళ్ల గ్రామంలో ఈ నెల 20వ తేదీ రాత్రి నిర్వహించిన ఆంజనేయస్వామి ఉత్సవాల్లో విద్యుత్ ప్రభ వద్ద జరిగిన షార్ట్ సర్క్యూట్‌తో ఐదుగురికి తీవ్ర గాయాలయ్యాయి. వారిని చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. వారిలో జటావత్ లక్ష్మి పరిస్థితి విషమించి సోమవారం మృతి చెందింది. మరొకరి పరిస్థితి కూడా విషమంగా ఉన్నట్లు స్థానికులు తెలిపారు. విద్యుత్ ప్రమాదం జరిగి ఐదుగురికి గాయాలు కావడంతో పాటు ఒకరు మృతి చెందినప్పటికీ విద్యుత్ శాఖ అధికారులు నేటి వరకు గ్రామాన్ని సందర్శించకపోవడంపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ట్రాక్టర్‌ను ఆటో ఢీకొని డ్రైవర్ మృతి

గుర్రంపోడు,ఆగస్టు 26: మండలంలోని పాల్వాయి గ్రామ శివారులో రాచకాల్వ సమీపంలో ఆగిఉన్న ట్రాక్టర్‌ను సోమవారం ఆటో వెనుక నుంచి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆటో డ్రైవర్ మృతిచెందాడు. ఎస్ఐ వేమిరెడ్డి నారాయణరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. కొండమల్లేపల్లి మండలం చిన్న అడిశర్లపల్లి గ్రామానికి చెందిన భూతరాజు సురేశ్(30) ఆటోలో ఉప్పు బస్తాలను విక్రయిస్తూ జీవనం సాగిస్తున్నాడు. చిన్నఅడిశర్లపల్లి నుంచి పాల్వాయి వైపు ఆటోలో వస్తుండగా రాచకాల్వ సమీపంలో ఆగిఉన్న ట్రాక్టర్‌ను వెనుకనుంచి ఢీ కొట్టాడు. దాంతో తీవ్రంగా గాయపడ్డ సురేశ్ తన అన్న సైదయ్యకు ఫోన్ ద్వారా సమాచారం అందించాడు. ఆయన వెంటనే అక్కడికి చేరుకొని సురేశ్‌ను దేవరకొండ ప్రభుత్వ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతుడి అన్న సైదయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

మూఢ నమ్మకాలపై అవగాహన

అడవిదేవులపల్లి, ఆగస్టు 26: మండల కేంద్రంలో పోలీసు కళాజాతా ఆధ్వర్యంలో సోమవారం రాత్రి మూఢ నమ్మకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి ఎస్ఐ శేఖర్ మాట్లాడుతూ మంత్రతంత్రాలను నమ్మి డబ్బు, సమయాన్ని వృథా చేసుకోవద్దని సూచించారు. యువత గంజాయి, మాదకద్రవ్యాల బారిన పడి తమ భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని కోరారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది సభ్యులు పాల్గొన్నారు.

పోగొట్టుకున్న సెల్‌ఫోన్లు బాధితులకు అందజేత

మద్దిరాల, ఆగస్టు 26 : ఫోన్ పోగొట్టుకొని ఫిర్యాదు చేసిన మండల కేంద్రానికి చెందిన బాధితులకు ఎస్ఐ వీరన్న వాటిని దొరకబట్టి అందించారు. బాధితల అందించిన వివరాలతో సీఈఐఆర్ పోర్టల్‌లో నమోదు చేసి ఫోన్ లోకేషన్‌ను తెలుసుకొని స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. ఆయా సెల్‌ఫోన్లను సోమవారం ఎస్ఐ బాధితలకు అందించారు.

గిరిజన ఉపాధ్యాయులను సన్మానిస్తున్న టీజీయూఎస్ నాయకులు

గిరిజన ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే లక్ష్యం : టీజీయూఎస్

బొడ్రాయిబజార్, ఆగస్టు 26 : గిరిజన ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘంతో పాటు ఇతర ఉపాధ్యాయ సంఘాలు కలసి కట్టుగా పని చేస్తాయని టీజీయూఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవింద్‌నాయక్, టీపీఆర్టియూ వ్యవస్థాపక అధ్యక్షుడు గాల్‌రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి, టీజేఏసీ చైర్మన్ మహిపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ట్రీపుల్ ఆర్ ఫంక్షన్‌హాల్‌లో టీజీయూఎస్ ఆధ్వర్యంలో వివిధ కేటగిరిల్లో పదోన్నతి పొందిన గిరిజన ఉపాధ్యాయుల సన్మానోత్సవంలో వారు పాల్గొని మాట్లాడారు. పదోన్నతులు, బదిలీల ప్రక్రియలో గిరిజన ఉపాధ్యాయులు, ఉద్యోగులకు అన్యాయం జరిగిన మాట వాస్తవమేనన్నారు. విద్యాసంస్థల్లో నెలకొన్న ఖాళీలను భర్తీ చేసేందుకు ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. గిరిజన ఉపాధ్యాయుల డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. జీఓ-2ను రద్దు చేయించి జీఓ-5 ను పునరుద్ధరించేందుకు కృషి చేస్తామన్నారు. సమస్యల పరిష్కారం కోసం 30 ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో ఏర్పడిన టీజేఏసీ బలమైన పోరాటం నిర్వహిస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు, నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం పదోన్నతి పొందిన గిరిజన ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో టీజీయూఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోతీలాల్‌నాయక్, పద్మశ్రీ గ్రహీత కేతావత్ సోమ్లానాయక్, రాష్ట్ర కార్యదర్శి బానోతు మోతీలాల్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బానోతు జగ్గునాయక్, మోతీలాల్ పాల్గొన్నారు.

కోతుల దాడిలో నర్సమ్మ కాలికి గాయం

కోతుల దాడిలో మహిళకు గాయాలు

తిరుమలగిరి(నాగారం), ఆగస్టు 26 : నాగారం మండల కేంద్రంలో కోతుల దాడిలో సోమవారం ఓ మహిళ గాయపడింది. స్థానికులు తెలిపిన వివరాలు.. మండల కేంద్రానికి చెందిన నూక నర్సమ్మ మధ్యాహ్నం తన ఇంటి వద్ద గల దుకాణానికి వెళ్తుండగా అదే వీధిలో ఉన్న కోతుల గుంపు ఒక్కసారిగా ఆమె మీదికి ఎగబడ్డాయి. వాటి నుంచి తప్పించుకునే క్రమంలో దాడి చేయడంతో కాలికి తీవ్ర గాయమైంది. నర్సమ్మ కేకలు వేయగా స్థానికులు గమనించి కోతులను వెళ్లగొట్టి ఆమెను చికిత్స నిమిత్తం దవాఖానకు తరలించారు. ఇదిలా ఉండగా నాగారం మండల కేంద్రంలో కోతుల బెడద పెరిగిపోయిందని, నిత్యం మనుషులపై దాడులు చేస్తుండడంతో భయభ్రాంతులకు గురవుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాలకులు, అధికారులు స్పందించి కోతుల గుంపును అడవులకు తరలించాలని కోరుతున్నారు.

PUBLIC NOTICE

This is to inform the general public that **Varaganti Sravan Kumar** is the owner of land admeasuring 8 Acres in Survey No. 277/AA, 277/A/2, situated at Anantharam Village, Bhongir Mandal, Yadadri Bhongiri District who acquired the same vide Registered Sale Deed No. 14520/2018, Dated 28-11-2018 and has approached Unity Small Finance Bank Ltd. for Financial Assistance.

Whosoever has got any claims or rights over the above mentioned property. Please Contact: J.Sivanesan, Advocate, Contact No. 9393099915 within 10 days from date of publication of this notice.

PUBLIC NOTICE

The General public are hereby informed that my client **(1) YATA SWAMY,** S/o.Late Krishna Swamy, R/o.H.No. 2-20-120/C, New Ram Nagar Colony, Uppal, Medchal-Malkajgiri District **(2) RAMIDI GOVERDHAN REDDY,** S/o.R.Penta Reddy, R/o.H.No.2-22-127, Chilkanagar, Uppal, Medchal-Malk